నవభూమి

# జేఎన్టీయూ గ్లోబల్ ఆలుమ్ని మీట్ 2025, డైమండ్ జూబిలీ పోస్టర్ ఆవిష్కరణ

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న జేఎన్టీయూ పూర్వ విద్యార్థులందరికీ ఆహ్వానం పలికిన యూనివర్సిటీ
- అక్టోబర్ 17,18, 2025 తేదీలలో వేడుకలకు నిర్ణయం

**కూకట్‌పల్లి, జూన్ 27, (నవభూమి ప్రతినిధి) :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల సందర్భంగా గ్లోబల్ అలుమ్ని మీట్ 2025 మరియు యూసీఈఎస్‌టీహెచ్ డైమండ్ జూబిలీ సంబరాల అధికారిక పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వీసీ ఐ. గణపతి రెడ్డి, యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కే. వెంకటేశ్వరరావు, రెక్టర్ కే. విజయ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జీ.వీ. నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్, డైరెక్టర్ తో పాటు అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ హాజరయ్యారు. 2023లో విజయవంతంగా జరిగిన గ్లోబల్ అలుమ్ని మీట్‌ను కొనసాగింపుగా%ౌ% మొదట ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించాలనుకున్నా, సమోదు తక్కువగా ఉండటంతో పూర్వ విద్యార్థుల సూచనల మేరకు అక్టోబర్ 17%-%18 తేదీలకు మార్చారు. ఈసారి వేడుకలకు ప్రత్యేకత ఏంటంటే%ౌ% యూసీఈఎస్‌టీహెచ్ 60 ఏళ్ల ప్రస్థానాన్ని సాధించింది. విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల్లో 80 శాతం మంది ఇంజినీరింగ్ కాలేజీ నుంచే పట్టభద్రులైనట్లు అధికారులు తెలిపారు. అందుకే డైమండ్ జూబిలీ ఉత్సవాలను గ్లోబల్ అలుమ్ని మీట్‌తో కలిపి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంయుక్త కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ విశ్వవిద్యాలయ గౌరవాన్ని పెంచిందని, ఇది పూర్వ విద్యార్థుల్లో ఆనందోత్సాహాలకు, విద్యా సంస్థతో వారికున్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని డైరెక్టరేట్ ఆఫ్ అలుమ్ని అఫైర్స్ తెలిపింది. కాగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న జేఎన్టీయూ పూర్వ విద్యార్థులందరికీ ఈ వేడుకలో భాగస్వాములవ్వాలంటూ విశ్వవిద్యాలయం ఆహ్వానం అందజేసింది.





epaper.navabhoomi.in
28 Jun 2025 - Page 9

## CORE ENGG NEEDS STUDENT FOCUS: JNTU ALUMNI

DC CORRESPONDENT
HYDERABAD, JUNE 27

Core engineering fields like civil, mechanical and electrical are losing student interest, a worrying trend, said I. Ganapathi Reddy, founding director of the Telangana Education Welfare Infrastructure Development Corporation and 1970 JNTU alumnus. Speaking at JNTU's Graduation Day, he urged students to engage with these foundational sectors, calling them vital to national development.

The ceremony, part of JNTU Hyderabad's Diamond Jubilee celebrations, was held at the University College of Engineering, Science and Technology and drew students, parents, alumni and faculty.

Vice Chancellor Prof. T. Kishan Kumar Reddy, who presided over the event, announced upcoming academic partnerships with German universities for MS and dual-degree programmes. "Wherever you go, be proud ambassadors of this university," he told students. Principal Prof. G.V. Narasimha Reddy presented the annual report.

నవభూమి

## జేఎన్టీయూ హైదరాబాదులో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే 2025







## జేఎన్టీయూ గ్లోబల్ ఆలుమ్ని మీట్ (JGAM) 2025 మరియు UCESTH డైమండ్ జూబిలీ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



**కూకట్‌పల్లి, జూన్ 27 (వనిసేవన్):** జేఎన్టీయూ హైదరాబాదు వారు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో భాగంగా, జేఎన్టీయూ గ్లోబల్ అలుమ్ని మీట్ (JGAM) - 2025 మరియు UCESTH డైమండ్ జూబిలీ సంబరాల అధికారిక పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ వీసీ, ముఖ్య అతిథి ఐ. గణపతి రెడ్డి , రిజిస్ట్రార్, రెక్టర్, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, డైరెక్టర్ (DALA), అధ్యాపకులు, ప్రఖ్యాత పూర్వ విద్యార్థులు మరియు ఉత్తీర్ణులైన విద్యార్థుల సమక్షంలో నిర్వహించబడింది. జేఎన్టీయూ హైదరాబాదు గ్లోబల్ అలుమ్ని మీట్ (JGAM) నిర్వహణకు గల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గతంలో 2023లో జరిగిన JGAM ఎంతో ఉత్సాహంగా, విశ్వవ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థుల అద్భుత భాగస్వామ్యంతో విజయవంతంగా జరిగింది. 2025లో జరగాల్సిన JGAMను మొదట ఫిబ్రవరిలో నిర్వహించాలని భావించినా, నమోదు తక్కువగా ఉండటంతో, పూర్వ విద్యార్థుల అభిప్రాయాలను స్వీకరించి అక్టోబర్ 17-18, 2025 తేదీలకు ఖరారు చేశారు. ఈ ఏడాది ప్రత్యేకత ఏమిటంటే, ఇది UCESTH స్థాపనకు 60 సంవత్సరాలు పూర్తయిన డైమండ్ జూబిలీ సంవత్సరం. విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల్లో 80 శాతం మంది ఈ కళాశాల నుండి పట్టభద్రులయ్యారు. అందువల్ల JGAM 2025ను డైమండ్ జూబిలీ ఉత్సవాలతో కలిపి ఒకే గొప్ప కార్యక్రమంగా నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ సంయుక్త వేడుకల పోస్టర్ ఆవిష్కరణ విశ్వవిద్యాలయానికి మరింత గౌరవాన్ని తెచ్చింది. ఇది పూర్వ విద్యార్థుల పునస్మరణం, వారి భావోద్వేగాల ప్రతిబింబం, మరియు విద్యా సంస్థతో వారికున్న అనుబంధానికి చిహ్నంగా నిలుస్తోంది. డైరెక్టరేట్ ఆఫ్ అలుమ్ని అఫైర్స్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పూర్వ విద్యార్థులను అక్టోబర్ 17-18, 2025 తేదీల్లో జరగనున్న JGAM 2025 మరియు డైమండ్ జూబిలీ ఉత్సవాల్లో పాల్గొనాలని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తోంది.

# 3 విడతల్లో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

▶ మొదటి పేజీ తరువాయి

యూనివర్సిటీలకు చెందిన కాలేజీలు 19 ఉన్నాయి. మొత్తం 175 కాలేజీలు గత ఏడాది కౌన్సెలింగ్‌లో పాల్గొన్నాయి. ఈ ఏడాది రెండు ప్రైవేటు కాలేజీలు మూసివేత కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అయితే, కొత్తగా పాలమూరు, శాతవాహన, కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కాలేజీలు కౌన్సెలింగ్‌లో పాల్గొంటున్నాయి. ఈ లెక్కన ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన 178 కాలేజీలు ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో పాల్గొంటాయి. గత సంవత్సరం కన్వీనర్ కోటా కింద 89,870 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కొత్త యూనివర్సిటీలు రావడంతో ఈసారి స్వల్పంగా సీట్లు పెరిగే అవకాశం ఉంది. వచ్చే నెల 6వ తేదీ నాటికి అనుబంధ గుర్తింపు పొందిన కాలేజీల జాబితాతోపాటు, అందులో సీట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 2022లో నిర్ణయించిన ఫీజులే ఈ ఏడాది కూడా వసూలు చేయాలని ఇప్పటివరకు నిర్ణయం జరిగిందని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈసారి జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించిన జోసా కౌన్సెలింగ్ తరహాలో మాక్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కౌన్సెలింగ్ ముఖ్య తేదీలు

| | |
|---|---|
| **మొదటి విడత** | |
| 28-6-25 - 7-7-25 | ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ |
| 1-7-25 - 8-7-25 | ధ్రువపత్రాల పరిశీలన |
| 6-7-25 - 10-7-25 | ఆప్షన్ల ఎంపిక |
| 13-7-25 | మాక్ కౌన్సెలింగ్ |
| 14-7-25 - 15-7-25 | మాక్ కౌన్సెలింగ్‌ను బట్టి ఆప్షన్లు మార్చుకోవడం |
| 18-7-25 | సీట్ల కేటాయింపు |
| 18-7-25 - 22-7-25 | సెల్ఫ్ రిపోర్టింగ్ |
| **రెండో విడత** | |
| 25-7-25 | ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ |
| 26-7-25 | ధ్రువపత్రాల పరిశీలన |
| 26-7-25 - 27-7-25 | ఆప్షన్ల ఎంపిక |
| 30-7-25 | సీట్ల కేటాయింపు |
| 30-7-25 - 1-8-25 | సెల్ఫ్ రిపోర్టింగ్ |
| **తుది విడత** | |
| 5-8-25 | ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ |
| 6-8-25 | ధ్రువపత్రాల పరిశీలన |
| 6-8-25 - 7-8-25 | ఆప్షన్ల ఎంపిక |
| 10-8-25 | సీట్ల కేటాయింపు |
| 10-8-25 - 12-8-25 | సెల్ఫ్ రిపోర్టింగ్ |
| 11-8-25 - 13-8-25 | వివిధ దశల్లో బ్రాంచ్ మార్చుకుంటే కాలేజీలో రిపోర్టు చేయాలి |
| 18-8-25 - 19-8-25 | స్లైడింగ్ (కాలేజీలో బ్రాంచ్ మార్చుకోవడం) |
| 22-8-25 | స్లైడింగ్ తర్వాత సీట్ల కేటాయింపు |
| 22-8-25 - 23-8-25 | కొత్తగా కేటాయించిన సీటుకు కాలేజీలో రిపోర్టు చేయాలి |
| 23-8-25 | స్పాట్ అడ్మిషన్లు |

# నేటి నుంచి ఎప్‌సెట్ కౌన్సెలింగ్

| కౌన్సెలింగ్ షెడ్యూల్ వివరాలు... | మొదటి విడత | రెండో విడత | తుది విడత |
|---|---|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | 28-06-2025 నుంచి 07-07-2025 | 25-07-2025 | 05-08-2025 |
| సర్టిఫికెట్ వెరిఫికేషన్ | 01-07-2025 నుంచి 08-07-2025 | 26-07-2025 | 06-08-2025 |
| వెబ్ ఆప్షన్లు | 06-07-2025 నుంచి 10-07-2025 | 26-07-2025 నుంచి 27-07-2025 | 06-08-2025 నుంచి 07-08-25 |
| వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్ | 10-07-2025 | 27-07-2025 | 07-08-2025 |
| మాక్ సీట్ల కేటాయింపు | 13-07-2025 | - | - |
| వెబ్ ఆప్షన్ల మార్పు | 14-07-2025 నుంచి 15-07-2025 | - | - |
| వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్ | 15-07-2025 | - | - |
| సీట్ల కేటాయింపు | 18-07-2025 లోపు | 30-07-2025 | 10-08-2025 |
| ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్ | 18-07-2025 నుంచి 22-07-2025 | 30-07-2025 నుంచి 01-08-2025 | 10-08-2025 నుంచి 12-08-25 |
| [illegible] | - | 31-07-25 నుంచి 02-08-2025 | 11-08-2025 నుంచి 13-08-25 (బ్రాంచ్, కాలేజీ మార్పిడి) |
| [illegible] | | 03-08-2025 | 14-08-2025 |

# కోర్ ఇంజినీరింగ్‌కు డిమాండ్ గమనించండి



విద్యార్థినికి పట్టా అందజేస్తున్న గణపతిరెడ్డి, వీసీ ప్రొ.టీకేకే రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కేవీఆర్, ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి

కూకట్‌పల్లి: కోర్ ఇంజినీరింగ్ డిమాండ్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.గణపతిరెడ్డి పేర్కొన్నారు. జేఎన్ ఆడిటోరియంలో జరిగిన ఇంజినీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలన్నీ కోర్ ఇంజినీరింగ్‌ను ప్రోత్సహించే దిశగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. వర్సిటీలో పాత వసతిగృహం, వర్క్‌షాపుల స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. వీసీ ప్రొ.టి.కిషన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పరిశోధనలకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అక్టోబర్‌లో నిర్వహించనున్న గ్లోబల్ అలుమ్ని, కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకల గోడపత్రికను ఆవిష్కరించారు. రెక్టార్ డా.కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా.కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.పద్మావతి, అలుమ్ని డైరెక్టర్ డా.భ్రమర పాల్గొన్నారు.

# జేఎన్టీయూ హైదరాబాదులో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే - 2025



## జేఎన్‌టీయూలో గ్రాడ్యుయేషన్ డే

బాలానగర్: ప్రభుత్వ విద్యా సంస్థలు కోర్ ఇంజినీరింగ్ శాఖలను ప్రోత్సహించాలని, కంప్యూటర్ సైన్స్ ఎప్పుడైనా నేర్చుకోవచ్చు, కానీ కోర్ ఇంజనీరింగ్ మౌలిక స్థాయిలో నేర్చుకోవాలని తెలంగాణ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ సంచాలకులు గణపతి రెడ్డి అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఉప కులపతి టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఫుడ్, ఎనర్జీ, వాటర్ ఆధారంగా పరిశోధనలపై విశ్వ విద్యాలయం దృష్టి కేంద్రీకరించబోతున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, వీసీ టి. కిషన్ కుమార్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.